క్లుప్తంగా

విజేతలకు అభినందనలు



బాక్సింగ్ పోటీల్లో గోల్డ్, సిల్వర్ మెడల్స్ సాధించిన వారితో కోచ్ భాస్కరరావు

మల్కాపురం: ఇటీవల న్యూఢిల్లీలో 17వ ఇంటర్‌నేషనల్ చాంపియన్‌షిప్ బాక్సింగ్ పోటీల్లో శ్రీహరిపురం ప్రాంతానికి చెందిన పీతల సాగర్ 60 కేజీల విభాగంలో గోల్డ్ మెడల్ సాధించాడు. అలాగే ఇదే పోటీలో 80 కేజీల విభాగంలో కే.కన్వీర్ సిల్వర్ మెడల్ సాధించాడు. వీరిద్దరినీ కోచ్ భాస్కరరావు (బుజ్జి) అభినందించారు. 60వ వార్డు పరిధి గుల్లలపాలెం వద్ద గల వాకింగ్ పార్కులో గురువారం జరిగిన అభినందన కార్యక్రమంలో కోచ్ బుజ్జి విజేతలైన ఇద్దరిని సత్కరించారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

మల్కాపురం: శ్రీహరిపురం సబ్‌స్టేషన్ పరిధి ములగాడ 11 కేవీ ఫీడర్‌లో వార్షిక నిర్వహణ పనులు చేపట్టనున్న కారణంగా పలు ప్రాంతాల్లో శుక్రవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం నెలకుంటుందని జోన్-2 ఈఈ బి.కె. నాయుడు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు అంతరాయం ఉంటుందని పేర్కొన్నారు. ఎదురవానిపాలెం, ములగాడ,శ్రీరామ్‌నగర్,రాజులవీధి,ఎస్సీకాలనీ,ఏపీటిడ్కో గృహ సముదాయాల ప్రాంతాల్లో అంతరాయం ఉంటుందని వివరించారు.

1,155వ రోజుకు 'ఉక్కు' రిలే దీక్షలు



1155వ ఉక్కు దీక్షలో పాల్గొన్న పోరాట కమిటీ నాయకులు

కూర్మన్నపాలెం: స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణను అడ్డుకునేందుకు, ఆంధ్ర రాష్ట్ర ప్రత్యేక హోదా సాధనకు వ్యతిరేకంగా ఉన్న రాజకీయ పార్టీలను భూస్థాపితం చేయడానికి ప్రజలు సిద్ధం కావాలని ఉక్కు పరిరక్షణ, పోరాట కమిటీ నాయకులు పిలుపునిచ్చారు. కూర్మన్నపాలెం కూడలిలోని స్టీల్‌ప్లాంట్ ఆర్చి వద్ద నిర్వహిస్తున్న రిలే నిరాహారదీక్షలు గురువారం నాటికి 1155వ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షల్లో స్టీల్‌పాంట్‌లోని ట్రాఫిక్, కన్‌స్ట్రక్షన్ ఆర్ ఎండీ విభాగాల కార్మికులు పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పోరాట కమిటీ నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రైవేటీకరణ నిర్ణయాన్ని విరమించే వరకు వినూత్న రీతిలో పోరాటాలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో పోరాట కమిటీ నాయకులు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

ఉచిత హెల్త్ చెకప్ ప్రారంభం



హెల్త్ చెకప్‌ను ప్రారంభిస్తున్న ఉక్కు జనరల్ ఆస్పత్రి జీఎం సారంగి

ఉక్కునగరం: స్టీల్‌ప్లాంట్ అంబేడ్కర్ కళాక్షేత్రం (సీడబ్ల్యూసీ-1)లో గురువారం ఉచిత హెల్త్ చెకప్ ప్రారంభించారు. డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ జయంతి సందర్భంగా నగరంలోని మాధవ్‌బాగ్ మల్టీ డిసిప్లినరీ కార్డియాక్ కేర్ క్లినిక్ అండ్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమాన్ని ఉక్కు జనరల్ ఆస్పత్రి జీఎం డాక్టర్ సారంగి ప్రారంభించారు. కళాక్షేత్రం కార్యదర్శి డొక్కా నర్సింగరావు మాట్లాడుతూ ఈ నెల 30 వరకు ప్రతీ రోజు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు నిర్వహించనున్న ఈ చెకప్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో గుర్తింపు యూనియన్ నాయకులు కె.ఎస్.ఎన్.రావు, మాధవ్‌బాగ్ హాస్పిటల్స్ వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.



91వ వార్డు లక్ష్మీనగర్‌లో ఆడారి మాలతిని ఆప్యాయంగా పలకరిస్తున్న మహిళలు



ఓటర్లతో మాట్లాడుతున్న పీలా రమాకుమారి



89వ వార్డు భీమిలి నియోజకవర్గం యల్లపువానిపాలెంలో ప్రచారం చేస్తున్న వార్డు క్లస్టర్ అధ్యక్షుడు అయితంశెట్టి రేణుకా గోపాలకృష్ణ

ప్రచారంలో జనహోరెత్తులు



89వ వార్డులో ప్రాచారంలో పాల్గొన్న ఆడారి మాలతి,పార్టీ నాయకులు

గోపాలపట్నం: పశ్చిమ నియోజకవర్గంలో ప్రచారాల్లో జోరందుకున్నాయి. పశ్చిమం, భీమిలి నియోజకవర్గాల్లో నాయకులు, అభ్యర్థుల కుటుంబ సభ్యులతో ప్రచారాలు నిర్వహించారు. జీవీఎంసీ 91వ వార్డు లక్ష్మీనగర్‌లో పశ్చిమ నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్ సతీమణి ఆడారి మాలతి, 92వ వార్డు కార్పొరేటర్ బెహరా వెంకట స్వర్ణలత, జీవీఎంసీ కో ఆప్షన్ సభ్యుడు బెహరా భాస్కరరావు ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ప్రజలతో మమేకమవుతూ వారి సమస్యలను తెలుసుకున్నారు. ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ, ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్‌ను ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆడారి మాలతి మాట్లాడుతూ ప్రజల్లో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై అమితమైన విశ్వాసం ఉందని తెలిపారు. ఈ నియోజకవర్గంలో ఆనంద్ కుమార్ చేసిన అభివృద్ధే ఆయనను గెలిపిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల పరిశీలకురాలు పేడాడ రమణి కుమారి, ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ గుణిశెట్టి శ్రీనివాసరావు, 92వ వార్డు అధ్యక్షుడు అప్పలస్వామి నాయుడు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, కన్వీనర్లు, గృహ సారథులు పాల్గొన్నారు.

89వ వార్డులో..: చంద్రనగరలో గురువారం సాయంత్రం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్ సతీమణి ఆడారి మాలతి ప్రచారం చేశారు. గడపగడపకు వెళ్లి ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ, ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఆమె తోపాటు వార్డు క్లస్టర్ అధ్యక్షుడు అయితంశెట్టి రేణుకా గోపాలకృష్ణ, డీకే ఫౌండేషన్ వ్యవస్థాపకుడు దొడ్డి కిరణ్, పీఏసీఎస్ చైర్మన్ ఆళ్ల పైడిరాజు, ఎన్నికల పరిశీలకురాలు పేడాడ రమణ కుమారి, మళ్ల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

భీమిలి నియోజకవర్గంలో.. జీవీఎంసీ 89వ వార్డు యల్లపువానిపాలెం రజక కాలనీవార్డు క్లస్టర్ అధ్యక్షుడు అయితంశెట్టి రేణుకా గోపాలకృష్ణ ప్రచారాన్ని నిర్వహించారు. భీమిలి నియోజకవర్గం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ముత్తంశెట్టి శ్రీనివాసరావు పోటీచేస్తున్న నేపథ్యంలో ఆయనను అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీకి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

అనంద్‌కు అండగా ఉంటాం

మల్కాపురం : తమ కష్టాలను గుర్తించి అండగా ఉన్న వైఎస్సార్‌సీపీ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్ వెంటే తామంతా ఉంటామని, ఆయనను గెలిపించుకుంటామని వెంకన్నపాలెం ప్రాంతవాసులు పేర్కొన్నారు. గురువారం ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆడారి ఆనంద్‌కుమార్ సోదరి, యలమంచిలి మున్సిపల్ చైర్‌పర్సన్ పీలా రమాకుమారి వెంకన్నపాలెంలో పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఆమెకు ఘన స్వాగతం పలికారు. ఆనంధ్ బాబు వంటి నాయకుడు తమ ప్రాంతం నుంచి పోటీ చేయడం తామందరి అదృష్టమని గ్రామస్తులు చెప్పారు. 61వ వార్డు కార్పొరేటర్ కొణతాల సుధ ఆధ్వర్యంలో గురువారం వార్డు పరిధి వెంకన్నపాలెం,మల్కాపురం పలు ప్రాంతాల్లో డోర్ టూ డోర్ ప్రచార కార్యక్రమాని చేపట్టారు. ఆనంద్ వచ్చిన కొద్ది నెలలోనే పారిశ్రామిక ప్రాంతంలో అందరివాడిగా మారిపోయాడన్నారు. కష్టాల్లో ఉన్నవారిని ఆదుకున్నారన్నారు. నిరుపేద మహిళలకు, విద్యార్థులను ఆయన భరోసా నిలిచారన్నారు. అటువంటి ఆడారి ఆనంద్‌కుమార్‌ను ఎమ్మెల్యేగా గెలిపించుకుంటే ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ సందర్భంగా రమాకుమారి మాట్లాడుతూ కూటమి నేతల మాటలు నమ్మవద్దని, వారంతా ప్రజలను ప్రలోభ పెట్టేందుకు మూకుమ్మడిగా వస్తున్నారన్నారు. అటువంటి వారిని ఈ ఎన్నికల్లో తరిమికొట్టాలని కోరారు. కార్యక్రమంలో వార్డు పార్టీ అధ్యక్షుడు కేబుల్ వాసు, నూకరెడ్డి, స్వప్న, చట్టి వినయ్‌యాదవ్, దాడి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

నలుగురు వలంటీర్ల రాజీనామా



రాజీనామా చేసిన అనంతరం బెహరా భాస్కరరావును కలిసిన వలంటీర్లు

గోపాలపట్నం: వలంటీర్ల రాజీనామాల పరంపర కొనసాగుతోంది. పలు వార్డుల్లో వలంటీర్లు రాజీనామాలు చేసి తమ నిరసన తెలియజేస్తున్నారు. ఈ నేపథ్యంలో గురువారం జీవీఎంసీ 91వ వార్డు 471 సచివాలయం పరిధిలో నలుగురు వలంటీర్లు స్వచ్ఛందంగా రాజీనామాలు చేశారు. అనంతరం వీరు బెహరా భాస్కరరావును మర్యాదపూర్వకంగా కలిశారు. మాపై నిందలు వేసి అవమానించిన ప్రతిపక్ష నాయకుల తీరును నిరసనగా రాజీనామాలు చేశామన్నారు. ఇక నుంచి తామంతా వైఎస్సార్‌సీపీ కోసం, ఎమ్మెల్యేగా ఆనంద్ కుమార్‌ను, ఎంపీగా బొత్స ఝాన్సీని గెలిపించుకోవడం కోసం పని చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కూటమి గెలిస్తే వలంటీర్లకు బదులు జన్మభూమి కమిటీలు వస్తాయన్నారు. వారు వస్తే ప్రజలని పీడించుకునే తొడేళ్లు వచ్చినట్లే అవుతుందని, ఈవిషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని విజ్ఞప్తి చేశారు. వలంటీర్లకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అండగా ఉంటారని తెలిపారు.

సాయినాథుడికి సంధ్యాహారతి



బాబావారి సంధ్యాహారతిలో పాల్గొన్న భక్తులు

విశాఖ విద్య: జీవీఎంసీ 90వ వార్డు ఏపీఎస్‌ఈబీ కాలనీలో వేంచేసి ఉన్న శ్రీ షిర్డీ సాయి ధ్యాన మందిరంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. బాబా వారికి ఉదయం పంచామృతాలతో అభిషేకం జరిపించారు. సాయిబాబా వారిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తుల గోత్రనామాలతో అర్చకులు పూజలు నిర్వహించి, ప్రసాదాలను అందజేశారు. సాయంత్రం ప్రత్యేక అలకంరణ అనంతరం విశేష పూజలు జరిపించారు. నక్షత్ర హారతి, సంధ్యాహారతి అత్యంత వైభవోపేతంగా జరిగాయి. సంధ్యాహారతి వేడుకలో భక్తులు సామూహిక సాయినామ సంకీర్తనలను ఆలపించారు. అనంతరం బాబా వారికి పల్లకి సేవ వైభవోపేతంగా జరిగింది. ఆలయ కమిటీ అధ్యక్షుడు విశ్వా సత్యనారాయణ రావు ఆధ్వర్యంలో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు చేశారు. కమిటీ కోశాధికారి సుబ్బారావు, సభ్యులు రాజు, వెంకటేశ్వరరావు, భూలోక్, కిశోర్ ఏర్పాట్లు పర్యవేక్షించారు.

62వ వార్డులో ఉచిత కంటి వైద్య శిబిరం



కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న రమాకుమారి

సింథియా : జీవీఎంసీ 62వ వార్డు పరిధి టీడీపీ కాలనీ వద్ద కాలనీ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో వార్డు కార్పొరేటర్, జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యుడు బల్ల లక్ష్మణరావు నేతృత్వంలో ఆడారి తులసీరావు చారిటబుల్ ట్రస్ట్ సహకారతో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. పశ్చిమ నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్ పర్యవేక్షణలో నిర్వహించిన ఈ వైద్య శిబిరానికి యలమంచిలి మున్సిపల్ చైర్‌పర్సన్ రమా కుమారి పాల్గొని వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రమాకుమారి మాట్లాడుతూ మానవ దేహంలో ఉన్న అన్ని అవయవాల కంటే కళ్లు చాలా ప్రధానమైనవన్నారు. కళ్లను కాపాడుకోవాలని విజ్ఞప్తి చేశారు.పరీక్షలు చేయించుకున్న వారిలో అవసరమైన వారికి ఉచితంగా ఆపరేషన్లు చేయించడంతో పాటు ఉచితంగా మందులు, కళ్లద్దాలు కూడా పంపిణీ చేస్తామన్నారు. కార్యక్రమంలో వార్డు వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు భీశెట్టి గణేష్, కాలనీ గ్రామాభివృద్ధి సంఘం సభ్యులు పాల్గొన్నారు.

అన్నమాచార్య సంకీర్తన పోటీలకు ఆహ్వానం

డాబాగార్డెన్స్ : పద కవితా పితామహుడు తాళ్లపాక అన్నమాచార్యుల జయంతిని పురస్కరించుకుని శృతిలయ సాంస్కృతిక భక్తి సంగీత సేవా సంస్థ ఆధ్వర్యంలో మే 19న పోటీలు నిర్వహించనున్నట్టు సంస్థ అధ్యక్షుడు శృతిలయ ప్రభాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆ రోజు ఉదయం 9.30 గంటల నుంచి ద్వారకానగర్ పౌరగ్రంథాలయం వేదికగా నాలుగు విభాగాల్లో నిర్వహించనున్న అన్నమాచార్య సంకీర్తన పోటీలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు పేర్కొన్నారు. పోటీలో పాల్గొనదలిచే భక్తులు పేరు, వయసు, స్కూల్ పేరు, ఆధార్ నంబరు, సెల్ నంబరు తెలియజేయాలని, మరిన్ని వివరాలు వాట్సాప్ గ్రూప్ ద్వారా తెలియజేస్తామన్నారు. దరఖాస్తులు మే 8వ తేదీలోగా అందజేయాలని కోరారు.

అంతర్జాతీయ క్రీడా పోటీల్లో భాస్కరరావు సత్తా



భాస్కరరావుకు బంగారు పతకాలను ప్రదానం చేస్తున్న నిర్వాహకులు

పెదగంట్యాడ: అంతర్జాతీయ క్రీడా పోటీల్లో పెదగంట్యాడ మండలం భానోజీతోటకు చెందిన ఉక్కు ఉద్యోగి మర్ల భాస్కరరావు సత్తా చాటారు. షాట్‌పుట్, పవర్‌లిఫ్టింగ్‌లో రెండు బంగారు పతకాలు సాధించారు. సంయుక్త భారతీయ ఖేల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 1 నుంచి 5 వరకూ నేపాల్‌లోని పొఖారాలో గల రంగశాల స్టేడియంలో 9వ అంతర్జాతీయ క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు మన దేశం నుంచి ప్రాతినిధ్యం వహించిన మర్ల భాస్కరరావు షాట్‌పుట్‌లో 10.84మీటర్ల దూరం విసిరి బంగారు పతకాన్ని కైవసం చేసుకున్నారు. అలాగే పవర్ లిఫ్టింగ్ 74కిలోల విభాగంలో 380కిలోల బరువు ఎత్తి బంగారు పతకాన్ని సాధించారు. భాస్కరరావును ఏజీకే చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు, ఉక్కు యాజమాన్య ప్రతినిధులు అభినందించారు.

విద్యుత్ సరఫరాకు అంతరాయం నేడు

మద్రిపాలెం: జోన్-2 ఎస్ఎస్‌టీఎల్ సెక్షన్ పరిధి 11కేవీ రాజీవ్‌నగర్ ఫీడర్, కాకానీనగర్, ఎస్ఏడీ ఫీడర్ల మరమ్మతుల్లో భాగంగా శుక్రవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఈఈ బీకే నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. ఈమేరకు రాజీవ్‌నగర్ ఫీడర్ పరిధిలో మహత్ కాలనీ, వంశీనగర్, జీబీఎస్ ఏరియా, వుడా అపార్ట్‌మెంట్స్, గంగా-గోదావరి అపార్ట్‌మెంట్స్, అప్పయ్యనగర్.. కాకానీనగర్, ఎస్ఏడీ ఫీడర్ల పరిధిలో సాకేతపురం, రెల్లివీధి, వినోద్‌నగర్, విమాన్‌నగర్, కాకానీనగర్, ఎస్ఏడీ ప్రాంతాల్లో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని, ప్రజలు గమనించాలని కోరారు.

టూల్స్ ఫర్ ఫ్యూచర్‌పై సదస్సు



మాట్లాడుతున్న కుమార్‌రాజా

మహారాణిపేట : ఆంధ్రప్రదేశ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఫెడరేషన్ అధ్యక్షుడు కె.కుమార్‌రాజా ఆధ్వర్యంలో టూల్స్ ఫర్ ఫ్యూచర్ కార్యక్రమం హోటల్ బెస్ట్ వెస్టన్‌లో గురువారం జరిగింది. మాజీ జాతీయ అధ్యక్షుడు కె.వి.రత్నం ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టూల్ చాట్ జీపీటీ అప్లికేషన్లపై ప్రదర్శన నిర్వహించారు. చాట్ జీపీటీని ఉపయోగించడం ద్వారా వ్యాపార లావాదేవీల్లో పని భారం తగ్గించుకోవచ్చని అన్నారు. ఈసీ సభ్యుడు డాక్టర్ కె.కె.రాజా, విశాఖ మండల చైర్‌పర్సన్ చిట్టూరి శ్రీనాథ్, వైస్ చైర్‌పర్సన్ ఎ.లీలారాణి, మహిళా విభాగం చైర్‌పర్సన్ డాక్టర్ గీతా శ్రీకాంత్, జేసీఐ పాస్ట్ ప్రెసిడెంట్ కె.శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా అప్పన్నకు ఆర్జిత సేవలు

సింహాచలం: శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామికి గురువారం ఆర్జిత సేవలు వైభవంగా జరిగాయి. ఆలయ కల్యాణ మండపంలోని వేదికపై స్వామివారి ఉత్సవమూర్తులు గోవిందరాజస్వామి, శ్రీదేవి, భూదేవిలను అధిష్టంపజేసి 108 స్వర్ణ సంపెంగలతో స్వామికి అష్టోత్తర శతనామావళి పూజ నిర్వహించారు. ఉభయదాతలకు స్వామివారి శేషవస్త్రాలు, ప్రసాదం అందజేశారు. ఆలయ ఏఈవో ఎస్.ఆనంద్‌కుమార్ ఏర్పాట్లు పర్యవేక్షించారు.

• శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామికి నిత్యకల్యాణం శాస్త్రోక్తంగా నిర్వహించారు. స్వామివారి ఉత్సవ మూర్తులు గోవిందరాజస్వామి,శ్రీదేవి,భూదేవిలను కల్యాణ మండపంలో వేదికపై అధిష్టంపజేశారు. విష్వక్సేనపూజ, పుణ్యాహవచనం, సంకల్పం, కంకణధారణ, యజ్ఞోపవీతం, జీలకర్రబెల్లం, మాంగల్యధారణ, తలంబ్రాలు ఘట్టాలతో కల్యాణం కమనీయంగా నిర్వహించారు.

పూలే సేవలు అభినందనీయం

మహారాణిపేట : మహాత్మ జ్యోతిరావు పూలే కుల వివక్ష నిర్మూలనకు కృషి చేశారని బీజేపీ వైద్య విభాగం కన్వీనర్ రూపాకుల రవికుమార్ అన్నారు. గురువారం జిల్లా కోర్టు దగ్గర గల పూలే విగ్రహం వద్ద బీజేపీ దక్షిణ నియోజకవర్గం ఆధ్వర్యంలో జయంతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రూపాకుల రవికుమార్ ముందుగా పూలే విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వితంతువుల కోసం వసతి గృహం స్థాపించి సేవలందించిన వ్యక్తి పూలే అన్నారు. బీజేపీ నేతలు దేవర చంద్రశేఖర్, ఆల్బర్ట్, రాజబాబు, చొక్కాకుల రాంబాబు, కొప్పల రామ్‌కుమార్, గేదెల శ్రీహరి, జగదీష్, పావని, సుశీల, భారతి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో..

దాబాగార్డెన్స్ : ఈ దేశానికి జ్యోతిరావు పూలే చేసిన సేవలు ఆదర్శప్రాయమని జీవీఎంసీ అదనపు కమిషనర్ కేఎస్ విశ్వనాథన్ అన్నారు. జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో గురువారం పూలే జయంతి కార్యక్రమం నిర్వహించారు. పూలే చిత్రపటానికి పలువురు అధికారులతో కలిసి విశ్వనాథన్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. పూలే సంఘ సంస్కర్త, రచయిత అని, మహిళలు, అణగారిన వర్గాల ప్రజలకు విద్యనందించడంలో ఆయన చేసిన కృషి అనేక రంగాలకు విస్తరించిందన్నారు. అదనపు కమిషనర్లు డాక్టర్ వై. శ్రీనివాసరావు, ఎస్ఎస్ వర్మ, ప్రధాన ఇంజినీరు పి. రవికృష్ణరాజు, కార్యదర్శి నల్లనయ్య పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో రంజాన్



కొత్తపాలెం ముస్లిం కమ్యూనిటీ హాలు వద్ద ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

గోపాలపట్నం: నియోజకవర్గంలో రంజాన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గురువారం ఉదయం నుంచే మసీదుల్లో ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. నెల రోజులుగా ఉపవాస దీక్షలు ఆచరించి రంజాన్ వేడుకగా నిర్వహించారు. ఒకరికొకరు ఈద్ ముబాకర్ చెప్పుకున్నారు. మసీదుల వద్ద ఉన్న పేదలకు దాన ధర్మాలు చేశారు. గోపాలపట్నం ప్రధాన రహదారిలో ఉన్న మసీదులో వేలాది మంది ప్రార్థనలు నిర్వహించారు. కొత్తపాలెం నాగేంద్రకాలనీలో నూతనంగా నిర్వహించిన ముస్లిం కమ్యూనిటీ హాలులో ప్రార్థనలు చేశారు. వెంకటాపురంలో ముస్లింలకు జీవీఎంసీ కో ఆప్షన్ సభ్యుడు బెహరా భాస్కరరావు ఖీర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లింలకు రంజాన్ పండగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో షేక్ ఖాదర్, షేక్ బడేషా, షేక్ మహబూబ్, తదితరులు పాల్గొన్నారు.

పారిశ్రామిక ప్రాంతంలో..

మల్కాపురం : కోరమాండల్ వద్ద గల ఈద్గా వద్ద గురువారం ఉదయం రంజాన్ వేడుకలను ముస్లింలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. పారిశ్రామిక ప్రాంత నలుమూలల నుంచి వేలమంది ముస్లిం సోదరులు ఈద్గా వద్దకు వచ్చిన నమాజ్ చేశారు. అనంతరం ఒకరికొకరు ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు చెప్పుకున్నారు. నెల రోజుల పాటు ఉపవాస దీక్షల అనంతరం ఈద్గా వద్దకు వచ్చి అక్కడ మత పెద్దలు చెప్పిన సందేశాన్ని భక్తిశ్రద్ధలతో విన్నారు. ఈ కార్యక్రమంలో మత పెద్దలు సోనూ, అహ్మద్, వల్లి, సమీద్, ఎం.డి.సమీద్, హుసేన్, జిలానీ, ఖలీష్ పాల్గొన్నారు.



ఈద్‌ముబారక్ చెప్పకుంటున్న చిన్నారులు



వెంకటాపురంలో ముస్లింలకు ఖీర్‌ను అందిస్తున్న బెహరా భాస్కరరావు



కార్యక్రమంలో పాల్గొన్న ముస్లిం సోదరులు



సమావేశంలో మాట్లాడుతున్న మత పెద్దలు

ఘనంగా లలితాంబిక నవరాత్రి ఉత్సవాలు

సబ్బవరం: ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రం దేవీపురంలోని సహస్రాక్షి రాజరాజేశ్వరీదేవి ఆరాధన పీఠంలో లలితాంబిక నవరాత్రి ఉత్సవాలు మూడో రోజు గురువారం ఘనంగా నిర్వహించారు. లలితాంబిక అమ్మవారు సకల జ్ఞాన స్వరూపిణి అయిన శ్రీ శారదా పరమేశ్వరిగా భక్తులకు దర్శనమిచ్చారు.పురాణ,ఇతిహాస,వేద,ఉపనిశత్తుల వంటి సకల శాస్త్రాల మూల విద్యకు జ్ఞాన స్వరూపిణిగా శారదా పరమేశ్వరిని కొలుస్తారు.యాగశాలలో నిర్వహించిన లలితాంబికా సహిత సరస్వతీ హోమంలో రష్యా నుంచి వచ్చిన సాధకుడు మేక్స్ పాల్గొన్నారు. గురుమాత అన్నపూర్ణమ్మ చేతుల మీదుగా అన్నప్రసాదాలు అందించారు.